క్లుప్తంగా

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం



పురవీధుల్లో గౌరీ పరమరమేశ్వరుల ఊరేగింపు

గొలుగొండ: చీడిగుమ్మల గ్రామంలో గురువారం గౌరీపరమేశ్వరుల నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గౌరీపరమేశ్వరుల విగ్రహాల వెంట, అమ్మవారి సారెను ఊరేగించారు. మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఏటా మాదిరే ఈసారి కూడా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఊరేగింపు అనంతరం వరాహనదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

నోట్ పుస్తకాల వితరణ



పుస్తకాలు అందిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

బుచ్చెయ్యపేట : మండల కేంద్రం బుచ్చెయ్యపేటకు చెందిన వాసవీ క్లబ్ ప్రతినిధులు గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా దిబ్బిడి హైస్కూల్‌లో 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గెల్లి జగన్నాథరావు, ముమ్మిడిశెట్టి శ్రీనివాస్ గుప్తా, సూర్యప్రకాశరావు, సుతాపల్లి లక్ష్మీనారాయణ, గెల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ పైల రాజు తదితరులు

రావికమతం : విశాఖ అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో కార్డియాక్ సైన్సెస్ ఆధ్వర్యంలో మేడివాడ గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖ నుంచి పలువురు వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. మొత్తం 180 మందికి వైద్యపరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు. ఎంపీపీ పైల రాజు, ఉప సర్పంచ్ వజ్రపు శివ, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు సహకారమందించారు.

కేజే పురంలో ముగ్గురమ్మలు

మాడుగుల రూరల్ : మండలంలోని కేజే పురం గ్రామంలో ఎరుకమ్మతల్లి, మహలక్ష్మీతల్లి, మరిడమ్మ తల్లి ఆలయాలను గురువారం అత్యంత వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రోపేతంగా పూజలు, పాటు భారీ స్థాయిలో హోమం నిర్వహించారు. జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలు నిర్వహించారు. అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

మిత్రుడికి ఆపన్న హస్తం



మిత్రుడికి నగదు సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

దేవరాపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఎం.అలమండ గ్రామానికి చెందిన నరవ సింహాచలం తీవ్ర అనారోగ్యంతో ఇంటికే పరిమితమయ్యాడు. అతని పరిస్థితి తెలుసుకున్న ఎ.కోడూరు పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆపన్న హస్తం అందించారు. వైద్య ఖర్చుల నిమిత్తం కొంత నగదు అందించి, అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాన్ని సైతం పూర్తి చేస్తామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తరఫున కోడిదాసు గణేష్, ఎడ్ల దేముడు, డి.సన్యాసిరావు, కొట్యాడ శివ, స్థానికులు తాడి చంటి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం.. శ్రమిద్దాం నిరంతరం!

వందేమాతరం.. భారతీయతే మా నినాదం.. అమరం స్వాతంత్ర్య సమరయోధుల జీవితం.. శాశ్వతం మువ్వన్నెల పతాకం.. చరితార్థం భారతావని భవితవ్యం.. అంటూ ఊరూవాడా.. జాతీయ జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు దేశభక్తితో పొంగిపోర్లాయి. తమ భవిష్యత్తును త్యాగం చేసిన గత పాలకుల్ని, స్వాతంత్ర్య సమరయోధుల్ని స్మరించుకుంటూ.. వారి బాటలో యువతరం నిరంతరం శ్రమించాలని వక్తలు పిలుపునిచ్చారు.



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఆర్డీవో హెచ్‌వీ జయరాం



చోడవరం కోర్టుల ఆవరణలో జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ



దేవరాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో తదితరులు



మున్సిపల్ కార్యాలయం వేడుకల్లో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ కనకారావు



రావికమతంలో జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ మహేశ్వరరావు



కొత్తకోటలో జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరిస్తున్న సీఐ ఇలియాస్ మహమ్మద్

నర్సీపట్నం: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నర్సీపట్నంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

- ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్‌వీ జయరాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు ఆర్డీవో వివరించారు.
- మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.కనకారావు పతాకావిష్కరణ చేశారు.
- డివిజనల్ అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో బి.రాజారావు, సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో ఏఎస్‌డబ్ల్యూవో శ్యామల, టౌన్ పోలీసు స్టేషన్ సీఐ ఎస్.గణేష్, మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీడీవో జయమాధవి జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అన్నాజీరావు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.
- ఎన్టీఆర్ స్టేడియంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. వేడుకల్లో ఆర్డీవో కార్యాలయం ఏవో సూర్యనారాయణ, టౌన్ ఎస్సైలు గోవిందరావు, ధనుంజనాయుడు, రామారావు, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ రమణబాబు, రేంజర్ లక్ష్మీనర్సు, వైస్ ఎంపీపీ తాతబాబు, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బోడపాటి సుబ్బలక్ష్మి, వీరమాచినేని జగదీశ్వరి పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక పోలీసు గ్రౌండ్‌లో పోలీసు వందనాలతో సర్కిల్ ఇనస్పెక్టర్ బి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అప్పలనాయుడు, ఏఎస్‌ఐలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుమలరావు జెండా ఎగురవేసి, వందనం చేశారు.

- ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గాడి కాసు జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్యాంసుందర్, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, బైన ఈశ్వరరావు పాల్గొన్నారు.
- చోడవరం కోర్టుల ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ జెండా ఎగురవేసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏజీపీ ఎస్.సుబ్బలక్ష్మి, ఏపీపీ వెంకట్రావు పాల్గొన్నారు.
- సబ్‌జైల్లో జైలు ఇన్‌చార్జి ఎర్రునాయుడు జెండా ఎగురవేసి ఖైదీలకు స్వీట్లు పంచారు.
- చోడవరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బండి నూకాలమ్మ, ఉపసర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, కార్యదర్శి నారాయణరావు జెండా ఆవిష్కరించారు.
- సర్పంచ్‌లు గాంధీగ్రామంలో గాడి అప్పారావు, గంధవరంలో పల్లా నర్సింగరావు, లక్ష్మీపురంలో శిరుచోళ్ల గణపతినాయుడు, లక్కవరంలో శీరంరెడ్డి వెంకటరమణ, సింహాద్రిపురంలో శ్రీనివాసరాజు, బెన్నవోలులో మూడెడ్ల శంకరరావు, ఖండిపల్లిలో శానాపతి రాజశేఖర్, మైచర్లపాలెంలో సర్పంచ్ బూరే మాణిక్యం జెండా ఎగురవేశారు.
- చోడవరం బాలికల హైస్కూల్, జన్నవరం హైస్కూల్‌లో విద్యార్థులు విన్యాసాలతో జెండాకు సెల్యూట్ చేసిన దృశ్యాలు అబ్బుర పరిచాయి.

దేవరాపల్లి : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్ సుబ్బలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ డి.అరుణ్‌చంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ఉగ్రాకుల గంగాభవానీ జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

- స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ డి.నాగేంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు.
- స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి ఎస్.లలిత జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ యూవీఎస్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) పీవో కె.కొండలరావు ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు.
- ఎ.కొత్తపల్లి హైస్కూల్లో స్థానిక హెచ్ఎం వై.స్వర్ణలత పతాకావిష్కరణ చేశారు. విద్య, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ స్వామి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

రావికమతం : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరరావు, కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో సీఐ ఇలియాస్ మహమ్మద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకన్నబాబు, కొత్తకోట గాంధీజీ విగ్రహం వద్ద గ్రామ మాజీ సర్పంచ్ కోట నీలవేణి జెండా ఆవిష్కరణ చేశారు.

కె.కోటపాడు : కె.కోటపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ బి.వెంకటేశ్వరరావు, రెవెన్యూ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ మంజువాణి, ఎ.కోడూరు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, కె.కోటపాడు, ఎ.కోడూరు పోలీస్‌స్టేషన్ల వద్ద ఎస్‌ఐలు ధనుంజయ్, బి.రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మాడుగుల రూరల్ : మండలంలో కేజే పురం, ముకుందపురం, సచివాలయ పరిధిలో కార్యదర్శి టి.శివ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి.

మాడుగుల : మాడుగుల సచివాలయంలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ, ఎంపీడీవో మీనాకుమారి, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాదు శ్రీనువాసరావు, పంచాయితీ ఈవో సీహెచ్ నాయుడు జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనంచేశారు.

- జమ్మాదేవిపేటలో వైస్ ఎంపీపీ తాళ్ళపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ కొసిరెడ్డి క్రిష్ణమూర్తి, పంచాయితీ కార్యదర్శి వెచ్చా రమేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు.
- సత్యవరం సచివాలయంలో సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి రామారావు, ఎంపీటీసీ తలారి అప్పారావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి.

మాకవరపాలెం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అరుణశ్రీ, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రసాదరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రామకృష్ణారావు, సబ్ స్టేషన్‌లో ఏఈ బాలకృష్ణ, తామరం ఇమాన్యుయేల్ ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో సంస్థ డైరెక్టర్ బిషప్ కె.జీవన్‌రాయ్, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మి, తుల్లు రాజారావు పాల్గొన్నారు.

నాతవరం: మండల కేంద్రంలో తన కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.కనకారావు జాతీయ జెండాను ఎగుర వేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ డి.లక్ష్మీనారాయణ ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ పోలుపర్తి పార్థసారథి, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈవో తాడి అమృత్‌కుమార్, నాతవరం గునుపూడి పీహెచ్‌సీల వద్ద వైద్యాధికారులు రాజేష్‌నాయుడు, సురేష్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, ఎంపీటీసీ సభ్యులు కరక రేణుక, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సబ్బవరపు వెంకునాయుడు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, మండల పార్టీ నాయకులు కాపారపు వెంకటరమణ, చెక్కా జోగిరాజు పాల్గొన్నారు.

రోలుగుంట : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ హెచ్.త్రివేణి, ఎంపీడీవో కార్యాయం వద్ద ఎంపీడీవో ప్రభాకరరావు, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ సత్యనారాయణ, కొవ్వూరు జెడ్పీ హైస్కూల్లో సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ, రోలుగుంట కేజీబీవీలో జాతీయ జెండాను ఎగురవేసి, వందన సమర్పణ చేశారు.

గొలుగొండ: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనందరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డేవిడ్‌రాజు, గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐలు నారాయణరావు, సూర్యనారాయణరావు, చీడిగుమ్మలలో మాజీ ఎంఈవో నాగేంద్ర జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేశారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : మండలంలో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అంబేడ్కర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సువర్ణరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ కుమారస్వామి, వడ్డాది పంచాయతీ కార్యాలయం వద్ద ఈవో లోవరాజు జెండా ఆవిష్కరణ చేశారు. వేడుకల్లో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు పాల్గొన్నారు.



కె.కోటపాడులో జెండా ఆవిష్కరణ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు



ఎ.కోడూరు పోలీస్‌స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరణ చేసిన ఎస్‌ఐ రామకృష్ణ



మాడుగులలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ రామధర్మజ, ఎంపీడీవో మీనాకుమారి



చోడవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ గాడి కాసు



మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ, ఎంపీడీవో



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఎఫ్‌వో రాజారావు



పోలీసు స్టేషన్ వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న నాతవరం ఎస్‌ఐ లక్ష్మీనారాయణ



రిపబ్లిక్ డే సందర్భంగా మాట్లాడుతున్న తహసీల్దార్ కనకారావు



గొలుగొండ తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు



బుచ్చెయ్యపేటలో జెండా వందనంలో పాల్గొన్న తహసీల్దార్ అంబేడ్కర్

చిననందిపల్లి-చేనులపాలెం రోడ్డుకు మహర్దశ

- రూ.1.12 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం
- సగానికి తగ్గనున్న ప్రయాణ దూరం
- డిప్యూటీ సీఎం బూడికి స్థానికుల కృతజ్ఞత



శరవేగంగా జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

దేవరాపల్లి : చిననందిపల్లి నుండి చేనులపాలెం వెళ్లే రోడ్డుకు మహర్దశ పట్టింది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో ఇప్పటి వరకు ఉన్న మట్టి రోడ్డు.. తారు రోడ్డుగా మారుతోంది. చిననందిపల్లి నుండి చేనులపాలెం వరకు సుమారు 1.7 కిలోమీటర్ల మేర తారురోడ్డుగా నిర్మించేందుకు రూ.1.12 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో తారురోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో ఈ రహదారిలో కాలినడకన సైతం వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. వర్షాకాలంలో మోకాలి లోతు బురదలో రాకపోకలు సాగిస్తూ నరకయాతన అనుభవించేవారు. పంట పొలాల్లోని పండిన పంటను సైతం ఇళ్లకు తెచ్చుకునేందుకు నానా అవస్థలు పడేవారు. గతంలో ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలు సాగించాలంటే దేవరాపల్లి మీదుగా వెళ్లాల్సి వచ్చేది. ఈ రోడ్డు నిర్మాణంతో ఈ రెండు గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సైతం రహదారి కష్టాలు తీరనున్నాయి. దీంతోపాటు ప్రయాణ దూరం కూడా సగం మేర తగ్గనుంది. దశాబ్దాలుగా వేధిస్తున్న రోడ్డు సమస్యను పరిష్కరించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు ఈ రెండు గ్రామాల ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన



రోగులకు మందులు అందజేస్తున్న మెడీకవర్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు

రోలుగుంట: మండలంలోని శరభవరంలో విశాఖ ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో, మెడీకవర్ హాస్పిటల్ సౌజన్యంతో గురువారం మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ పంచాడ సూర్యచంద్ర ఏర్పాటు చేశారు. మండలంలోని రత్నంపేట, కొంతలం, వడ్డిప, బీబీపట్నం నుంచి సుమారు 650 మందికి పైగా వైద్య సేవలు పొందారు. వైద్య పరీక్షలతోపాటు ఆస్పత్రి అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు రోగులకు మందులను అందించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన రోగులకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు. శిబిరంలో సంజు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మతాలు వేరైనా.. భగవంతుడు ఒక్కడే

- ఘనంగా సద్గురు సవేంద్ర హరదేవ్ మహరాజ్‌జీ సత్సంగ్



భక్తులకు ప్రబోధ చేస్తున్న జ్ఞాన ప్రముఖ్ సత్యనారాయణరాజు

కె.కోటపాడు : సృష్టిలో భిన్న మతాల వారు తమ ఇష్ట దైవాలను ఏ రూపంలో కొలిచినా.. భగవంతుడు ఒక్కడేనని విశాఖపట్నంకు చెందిన జ్ఞాన ప్రముఖ్ సత్యనారాయణరాజు అన్నారు. మండలంలోని పాచిలవానిపాలెంలో గురువారం నిరంకారిబాబా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సద్గురు సవేంద్ర హరదేవ్ మహరాజ్‌జీ ప్రబోధాలను సత్సంగ్‌లో భక్తులకు ఆయన వివరించారు. డబ్బు ప్రస్తావన, కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా భక్తులకు జ్ఞానాన్ని సవేంద్ర హర్‌దేవ్‌జీ అందించారని తెలిపారు. పరోపకారం ద్వారా మానవ జీవితానికి సార్థకత చేకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, కాకినాడ, గాజువాక, వడ్డాది, పైడంపేట, తాడేపల్లిగూడెం ప్రాంతాల నుంచి సద్గురు సవేంద్ర హరదేవ్ మహరాజ్‌జీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖపట్నం జ్ఞాన ప్రముఖ్ పి.వి.రావు, భక్తులు ప్రేమ్‌జీ, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, కిల్లి ఈశ్వరరావు, పోతల వెంకటరమణ, మల్లిపాక వెంకటరావు, గండి సత్యం, సిరపరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్ముని తీర్థ మహోత్సవం



ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి పొందిన ముగ్గు

రావికమతం : కొత్తకోటలో మహాత్మా గాంధీజీ తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రగతి యూత్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్నారు. ఏటా జనవరి 26న ఈ పండగను నిర్వహిస్తారు. గురువారం నిర్వహించిన ఆ తీర్థమహోత్సవం సందర్భంగా తొలుత గాంధీ మహాత్ముని విగ్రహానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు స్లో సైకిల్, స్లో బైక్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులందించారు. రాత్రి ఏర్పాటు చేసిన ఇంద్రజిత్ మిమిక్రీ, మ్యాజిక్ షో ఆకట్టుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, ప్రగతి యూత్ గౌరవ అధ్యక్షురాలు కోట నీలవేణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, కోట గోవిందరావు, సత్యనారాయణ, ఉగ్గిన శ్రీను పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూముల ఆక్రమణల్ని తొలగించాలి'



వీఆర్వోలకు సూచనలు చేస్తున్న తహసీల్దార్ కనకారావు

నాతవరం : గ్రామాల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ పి.కనకారావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో వీఆర్వోలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో కళ్లముందే విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విధంగా కొనసాగితే రానున్న రోజుల్లో గ్రామాల్లో ప్రభుత్వ అవసరాలకు, భవనాలకు భూములు దొరకవన్నారు. దీనిపై తహసీల్దార్ స్పందించి వీఆర్వోలకు అదేశాలు జారీ చేశారు. ఖాళీ చేయించిన భూములలో హెచ్చరిక బోర్డులతో పాటు, కంచె కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రైతుల నుంచి వచ్చిన రెవెన్యూ ఫిర్యాదులపై యుద్ధప్రతిపాదికన స్పందించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రీ సర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సచివాలయాల ద్వారా రైతులకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందించడంలో నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండ

- గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



అంబేరుపురంలో మహిళలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం : అన్ని వర్గాల ప్రజలకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం అంబేరుపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల మంజూరుపై ఆరా తీశారు. ఎటువంటి అవినీతి లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా పారదర్శకంగా ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని కొనియాడారు. అర్హతే కొలమానంగా పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళాసాధికారత ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ధర్మశ్రీ చెప్పారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకుని చెరకు రైతులకు చెరకు బకాయిలు పూర్తిగా చెల్లించినట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది చెల్లింపులు కూడా సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులకు సబ్సిడీ ఇవ్వడంతోపాటు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా పండిన పంటను కూడా అక్కడే అమ్ముకునేలా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో శ్యాంసుందర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, ఎంపీటీసీ శరగడం నాగేశ్వరరావు, ఎంపీటీసీల మాజీ ఫ్లోర్‌లీడర్ సూరిశెట్టి నాగదుర్గగోవింద, విశాఖడెయిరీ డైరెక్టర్ దాడి పవన్‌కుమార్, గ్రామ సర్పంచ్ కార్లె ఈశ్వరరావు, ఉపసర్పంచ్ దాడి ముత్యాలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొడ్డేడ సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, చోడవరం పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.